# India-Ireland consultations on UNSC Issues

February 25, 2021

# యూఎస్ఎస్సీ అంశాలపై భారత్-ఐర్లాండ్ సంప్రదింపులు

ఫిబ్రవరి 25, 2021

ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)కి సంబంధించిన అంశాలపై భారత్ మరియు ఐర్లాండ్‌ల మధ్య నేడు వీడియో టెలీ కాన్ఫరెన్సింగ్ (వీటీసీ) వేదిక ద్వారా సంప్రదింపులు జరిగాయి. యూఎన్ఎస్సీ సభ్య దేశాలుగా ఎన్నిక కావడం పట్ల ఇరు పక్షాలు ఒకరినొకరు అభినందించుకున్నాయి అలాగే యూఎన్ఎస్సీలో తమ ప్రాధాన్యతల గురించి ఒకరికొకరు వివరించుకున్నారు.

ఐరిష్ ప్రతినిధి బృందానికి యూఎన్ డైరెక్టర్ మరియు యూఎన్ భద్రతా మండలి టాస్క్ బృందం, విదేశీ వ్యవహారాలు మరియు వాణిజ్య విభాగం అధిపతి గెరార్డ్ కీవోన్ నేతృత్వం వహించారు, అలాగే భారత్‌లో ఐర్లాండ్ రాయబారితో పాటు యూఎన్‌లో తమ శాశ్వత మిషన్ అధికారులు కూడా ఈ బృందంలో ఉన్నారు. భారతీయ ప్రతినిధి బృందానికి జాయింట్ సెక్రటరీ (యూఎన్పీ & సమిట్స్) శ్రీ ప్రకాశ్ గుప్తా సారథ్యం వహించారు, అలాగే విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంఈఏ)లోని యూఎన్ఈఎస్ మరియు యూరప్ పశ్చిమ విభాగాల ఇంకా న్యూయార్క్‌లోని భారతీయ శాశ్వత మిషన్‌కు చెందిన అధికారులు కూడా ఈ బృందంలో ఉన్నారు.

యూఎన్ఎస్సీ అజెండాకు సంబంధించిన విస్తృత స్థాయి అంశాలపై ఇరు పక్షాలు చర్చించాయి అలాగే 2021-2022లో తమ యూఎన్ఎస్సీ సభ్యత్వ కాలంలో సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 25, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.